క్లుప్తంగా

ఆధ్యాత్మికంతోనే మానసిక ప్రశాంతత

తాంసి: ఆధ్యాత్మికంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని గోపాలకృష్ణ మఠాధిపతి యోగానంద సరస్వతి అన్నారు. శుక్రవారం భీంపూర్ మండలంలోని అర్లి(టి) దుర్గామాత విగ్రహం వద్ద కుంకుమార్చన నిర్వహించారు. యోగానంద సరస్వతి ముఖ్య అతిథిగా హాజరై దుర్గామాత వద్ద పూజలు చేశారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు రామయ్య, గ్రామపెద్దలు ఉల్లాస్, బొంత నితిన్, రాకేశ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

ఉట్నూర్‌రూరల్: మండలంలోని గంగాపూర్ ఎంపీటీసీ అర్క రాణి సీతారాం బీఆర్‌ఎస్‌లో చేరారు. కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై శుక్రవారం ఎమ్మెల్సీ దండె విఠల్ సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాలాజీ, కోఆప్షన్ సభ్యులు రషీద్, రమేశ్, ప్రభాకర్, అన్సారీ పాల్గొన్నారు.

'బీఆర్‌ఎస్‌కు చిత్తశుద్ధి లేదు'


మాట్లాడుతున్న సాయికుమార్

ఎదులాపురం: విద్యారంగం, నిరుద్యోగంపై బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని పీడీఎస్‌యూ అధ్యక్ష, కార్యదర్శులు సిడాం సాయికుమార్, కుమ్ర అశోక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కుమురం భీం భవనంలో శుక్రవారం మాట్లాడారు. బీఆర్‌ఎస్ మేనిఫెస్టోలో విద్యారంగం, నిరుద్యోగం గురించి ప్రస్తావనే లేదన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు రవీందర్, రవి, వైపీఎల్ ప్రధాన కార్యదర్శి వినోద్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమానికి సిద్ధంగా ఉండాలి



మాట్లాడుతున్న మల్యాల మనోజ్

ఆదిలాబాద్: ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్యాల మనోజ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణతో పాటు మాదిగ ఉపకులాల సంక్షేమం కోసం స్పష్టమైన హామీ ఇచ్చే పార్టీలకే టీఎమ్మార్పీఎస్ మద్దతు ప్రకటిస్తుందన్నారు. అనంతరం నియోజకవర్గ ఇన్‌చార్జిలను ప్రకటించారు. ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ప్రసన్నకుమార్, కోఇన్‌చార్జిగా అశోక్, పెంటన్న, మధుకర్, బోథ్ ఇన్‌చార్జిగా నర్సింలు, కో ఇన్‌చార్జిగా గంగాధర్‌లను నియమించారు.

ఆదివాసీల అభివృద్ధికి మేనిఫెస్టో ప్రకటించాలి

ఎదులాపురం: ఆదివాసీల అభివృద్ధి కోసం అన్ని పార్టీలు తమ మేనిఫెస్టో ప్రకటించాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఉయిక విష్ణు అన్నారు. జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో శుక్రవారం మాట్లాడారు. ఆదివాసీ వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ.. ఆదివాసీలను అడవి నుంచి వెళ్లగొట్టే విధంగా చట్టాల రూపొందిస్తున్న బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు నాగోరావ్, మల్కు, మహేశ్, గణేశ్ పాల్గొన్నారు.

'క్షమాపణ చెప్పాలి'

ఎదులాపురం: మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను బీఆర్‌ఎస్ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు స్వరూపరాణి ఖండించారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం మాట్లాడారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమాన్ని కించపరిచే విధంగా, జిల్లా నాయకులు కంది శ్రీనివాస్‌రెడ్డి బతుకమ్మ చీరల పంపిణీని అవహేళన చేస్తూ వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. మహిళా విభాగం పట్టణ కార్యదర్శి బొడగం మమత, తాలుకా సెక్రటరీ పర్వీన్ ఫెరోస్, పర్వీన్ సుల్తానా, ఉమా మహేశ్వరి, గంగమణి, కరుణ పాల్గొన్నారు.

పరామర్శ

నార్నూర్: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాదాపూర్ గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ కాంబ్లే త్రిముఖ్ కుటుంబాన్ని శుక్రవారం జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

బీఫాం అందుకున్న ప్రభాస్ నాయక్

ఉట్నూర్‌రూరల్: అన్న వైఎస్సార్ పార్టీ నుంచి మండలంలోని వేణునగర్ గ్రామానికి చెందిన ప్రభాస్ నాయక్ శుక్రవారం పార్టీ అధ్యక్షుడు షేక్ మహబూబ్ చేతుల మీదుగా బీఫాం అందుకున్నారు. ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదిస్తే భారీ మెజార్టీతో గెలుపొందుతానని, వైఎస్సార్ సేవలను ప్రజల్లో తీసుకెళ్లి గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తానన్నారు.


ఇంద్రవెల్లి: కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు


ఆదిలాబాద్: పూజలు చేస్తున్న మహిళలు


తాంసి: హస్నాపూర్‌లో..

వైభవంగా కుంకుమార్చన

ఆదిలాబాద్: దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం ఆరో రోజుకు చేరుకున్నాయి. జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీలో గల సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద కుంకుమార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు.

బేల: మండల కేంద్రంలోని టీచర్స్ కాలనీలోని దుర్గాదేవి మండపం వద్ద శరన్నవ రాత్రులను పురస్కరించుకుని శుక్రవారం కుంకుమార్చన నిర్వహించారు. మహిళలతో భక్తి శ్రద్ధలతో పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం మండలంలోని బజార్‌గల్లిలోని దుర్గాదేవి మండపం వద్ద మహిళల ప్రత్యేక పూజలు చేశారు. అవినాష్ మహరాజ్ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో మహిళలు కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం దేవికి నవధాన్యాలతో నైవేద్యం సమర్పించారు.

తాంసి: మండలంలోని పలు గ్రామాల్లో దుర్గామాత, శారదాదేవి విగ్రహాల వద్ద శుక్రవారం కుంకుమార్చన నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో రాగా.. అర్చకుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు.

బోథ్: మండలంలోని కౌఠ(బి) గ్రామంలో దుర్గామాతకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు దుర్గామాత సన్నిధిలో కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

జైనథ్: దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జైనథ్ మండలంలోని సిర్సన్న గ్రామంలో నవశక్తి దుర్గాదేవి మండపం వద్ద శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆరో రోజు కాత్యాయని అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు సామూహిక కుంకుమార్చనలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పిల్లాపాపలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నారు.


జైనథ్: కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు


బోథ్: కౌఠ(బి) గ్రామంలో..


బేలలో..

వాహనాల తనిఖీ


వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

బోథ్: మండలంలోని ఘన్‌పూర్ చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేస్తున్నారు. మహారాష్ట్రలో కిన్వట్ కేవలం 24 కిలోమీటర్లు ఉండడంతో మద్యం, డబ్బు రవాణా అయ్యే అవకాశం ఉండడంతో పోలీసులు ప్రతీ వాహనాన్ని తనిఖీ చేస్తున్నారు. రూ.50 వేల కంటే ఎక్కువ డబ్బు తీసుకెళ్లరాదని పోలీసులు సూచిస్తున్నారు.

ఉట్నూర్‌రూరల్: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని ఎక్స్‌రోడ్డు, కొత్తగూడ చెక్‌పోస్ట్‌ల వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేపడుతున్నారు. శుక్రవారం ప్రచారానికి వెళ్తున్న ఎమ్మెల్సీ దండె విఠల్ వాహనాన్ని కొత్తగూడ చెక్‌పోస్టు వద్ద పోలీసులు తనిఖీ చేశారు.

పుస్తకావిష్కరణ

ఆదిలాబాద్: జిల్లాకు చెందిన ప్రముఖ కవి, రచయిత ఉదారి నారాయణ రచించిన «మళ్లీ మనిషిలోకి» ఐదవ కవిత సంపుటిని హైదరాబాద్‌లో ప్రసిద్ధ కవి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత శివారెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం శివారెడ్డి మాట్లాడుతూ.. ఆదిలాబాద్ జనజీవనంతో పాటు జాతీయ, అంతర్జాతీయ సమస్యలపై స్పందిస్తూ నారాయణ కవితలను రాశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ప్రముఖ కవి నాలేశ్వరం శంకరం, ప్రముఖ పరిశోధకుడు సంగిశెట్టి శ్రీనివాస్, శ్రీరాములు, సంపత్ కుమార్ పాల్గొన్నారు.

నిఘా కన్ను.. శాంతికి దన్ను

- గ్రామాల్లో ముమ్మర తనిఖీలు
- బెల్ట్‌షాప్ నిర్వాహకులపై కఠిన చర్యలు

ఇచ్చోడ: ఎన్నికల నిర్వహణలో పోలీసుల పాత్ర కీలకమైంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ప్రతిఒక్కరూ ఓటుహక్కు సద్వినియోగం చేసుకునేలా చూడాల్సిన బాధ్యత పోలీసులపైనే ఉంటుంది. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుంచి పోలీసులు తమ విధుల్లో నిమగ్నమయ్యారు. ఎక్కడా కూడా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఠాణాల వారీగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దృష్టి సారించారు. రౌడీషీటర్లు, రాజకీయ ఘర్షణాలకు కారణమయ్యే వ్యక్తులను, అక్రమ మద్యం విక్రయిస్తున్న వారిని అధికారుల ఎదుట బైండోవర్ చేస్తున్నారు. అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే పరిణామాలు త్రీవంగా ఉంటాయని హెచ్చరిస్తున్నారు.

బెల్ట్‌షాప్‌లపై ఉక్కుపాదం

శాసనసభ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన వెంటనే పోలీసులు బెల్ట్‌షాప్‌లపై ఉక్కుపాదం మోపుతున్నారు. గత కొన్ని నెలల నుంచి నియోజవకర్గంలోఅక్రమ మద్యం విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. దీంతో రంగ ప్రవేశం చేసిన పోలీసులు పల్లెలు, పట్టణాలు తేడా లేకుండా బెల్ట్‌షాప్‌లపై దాడులు చేసి బాటిళ్లు స్వాధీనం చేసుకుంటున్నారు. మద్యం విక్రయించే వారిని అరెస్టు చేసి కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నారు. అధికారుల ఎదుట బైండోవర్ చేస్తున్నారు.


పట్టుబడిన అక్రమంగా తరలిస్తున్న మద్యం (ఫైల్)

పట్టుబడిన మద్యం వివరాలు..

మండలం	స్వాధీనం చేసుకున్న మద్యం	మద్యం విలువ	నమోదైన కేసులు
ఇచ్చోడ	184 లీటర్లు	రూ. 1,26,536	09
బజార్‌హత్నూర్	49లీటర్లు	రూ. 51,632	21
గుడిహత్నూర్	32లీటర్లు	రూ. 32 ,550	06
తాంసి	34లీటర్లు	రూ.35,850	10
భీంపూర్	120లీటర్లు	రూ. 75,980	14
తలమడుగు	35లీటర్లు	రూ. 34,450	10
నేరడిగొండ	20లీటర్లు	రూ. 25,650	06
బోథ్	120లీటర్లు	రూ. 76,650	10
సిరికొండ	21 లీటర్లు	రూ. 6,750	04
మొత్తం	6155 లీటర్లు	రూ. 4,67,048	90

నిరంతరం పర్యవేక్షణ

ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు నిఘాను పటిష్ఠం చేశాం. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించకుండా నగదు, మద్యం రవాణాపై దృష్టి సారించాం. విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నాం. అక్రమాలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా చర్యలు తీసుకునేలా అన్ని పోలీస్‌స్టేషన్ల సమన్వయం చేస్తూ నిరంతర పర్యవేక్షణ చేస్తున్నాం.

– చంద్రశేఖర్, సీఐ, ఇచ్చోడ

బోనమెత్తి.. అమ్మను కొలిచి

నేరడిగొండ: దుర్గాదేవి నవరాత్రులను పురస్కరించుకొని ఆయా గ్రామాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో బోనాలతో ఊరేగింపు చేపట్టారు. భక్తులు దుర్గామాతాకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

తలమడుగు: మండల కేంద్రంలోని వేంకటేశ్వర ఆలయం నుంచి కొత్తూరు గ్రామంలోని దుర్గామాత ఆలయానికి శుక్రవారం మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. ప్రతిఏటా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శోభాయాత్రగా వెళ్లడం ఆనవాయితీగా వస్తుందని మహిళలు తెలిపారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.


బోనాలతో ఆలయానికి వెళ్తున్న మహిళలు

ఘనంగా బతుకమ్మ వేడుకలు


బతుకమ్మ ఆడుతున్న సఖీ ఉద్యోగులు, సిబ్బంది

ఆదిలాబాద్: ప్రకృతిని ఆరాధించే పండుగ బతుకమ్మ అని జిల్లా సంక్షేమ అధికారిని మిల్కా అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో సఖీ కేంద్రం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. బతుకమ్మ పాటలకు ఉద్యోగులు, సిబ్బంది ఆడిపాడారు. కార్యక్రమంలో సఖీ కేంద్రం కోఆర్డినేటర్ సరస్వతి, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ యశోద, సిబ్బంది నాగమణి, తదితరులు ఉన్నారు.

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో...

విద్యుత్ శాఖ కార్యాలయ ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో విద్యుత్ శాఖ ఉద్యోగినులు, సిబ్బంది పాల్గొని అందంగా అలంకరించిన బతుకమ్మల చుట్టూ దాండియా ఆడారు.


బతుకమ్మతో డీడబ్ల్యూవో మిల్కా

బోథ్: మండల కేంద్రంలోని సాయినగర్‌లో అంగన్‌వాడీల ఆధ్వర్యంలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆడి పాడారు.

ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం

కైలాస్‌నగర్: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తామని నాయకులు కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని ప్రజాసేవా భవన్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో డాల్డా కంపెనీ కాలనీవాసులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే జోగు రామన్న పాలనలో ఒక తరం వెనుకబడిపోయిందని విమర్శించారు. హామీలను విస్మరించిన ఆయనను చిత్తుగా ఓడించాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ అధ్యక్షుడు ముడుపు దామోదర్ రెడ్డి, సంతోష్‌రావు, సుజాత్ అలీ, నాగర్కర్ శంకర్, షకీల్ పాల్గొన్నారు.

గ్యారంటీల అమలుపైనే మొదటి సంతకం

కైలాస్‌నగర్: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీల అమలుపైనే మొదటి సంతకం చేస్తామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఖానాపూర్, శాంతినగర్, కొత్త కుమ్మరి వాడ, ధన్గర్ గల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాలనీవాసులకు ఆరు గ్యారంటీ పథకాలను వివరించారు. మహిళలకు రూ.500కే వంట గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, రిజ్వాన్, వసీమ్, ముర్తుజా తదితరులు పాల్గొన్నారు.


పార్టీలో చేరిన మహిళలతో శ్రీనివాసరెడ్డి

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

కైలాస్‌నగర్: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఏఐసీసీ సభ్యులు నరేశ్ జాదవ్ అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కరీంనగర్, ఆర్మూర్‌లో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో శుక్రవారం పాల్గొన్నారు. బీఆర్‌ఎస్ పాలనతో విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఆరు గ్యారతంటీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు.

ఐక్యతతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

నార్నూర్: ఆధ్యాత్మికం, ఐక్యత ఉంటేనే గ్రామాభివృద్ధి సాధ్యమని జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. శుక్రవారం మండలంలోని శేకుగూడ, మదాపూర్‌లో దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. నవరాత్రుల్లో మహిళలు ఎంతో నిష్ఠతగా భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. అలాగే ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలన్నారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకుడు కనక ప్రభాకర్, అన్నాభావు సాఠె కమిటీ అధ్యక్షుడు కొరెళ్ల మహేందర్, మెస్రం మానిక్ రావు పాల్గొన్నారు.

సన్మానం

ఎదులాపురం: జిల్లా కేంద్రంలోని బొక్కలగుడా కాలనీకి చెందిన ముంతకాబ్ సాహిర్ ఇటీవల విడుదలైన కానిస్టేబుల్ ఫలితాల్లో సివిల్ పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా శుక్రవారం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు కాజా సిరాజుద్దీన్, షఫీక్ మహమ్మద్, రెహమాన్ ఖాన్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించాలి

ఎదులాపురం: పదేళ్ల పాలనలో బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ఆదరించాలని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 65 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ రాష్ట్రానికి చేసింది ఏమి లేదని విమర్శించారు. పదేళ్ల పాలనలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమానికి కృషి చేసిందన్నారు. మోసపూరిత వాగ్దానాలు చేసే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నమ్మవద్దని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, యాసం నర్సింగ్‌రావు, నారాయణ, అశ్రఫ్, పర్వీన్, ఫేరోజ్ పాల్గొన్నారు.

ప్రజలకు అండగా ఉంటాం

బేల: ప్రజలకు అన్నివిధాలా అండగా ఉంటామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మండలంలోని సిర్సన్న గ్రామం నుంచి సదల్‌పూర్ శివారులోని బైరందేవ్, మహాదేవ్ ఆలయాల వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రజలు చూపుతున్న ఆదరణ చూస్తుంటే గత ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ కంటే రెట్టింపు మెజారిటీతో వస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, యాసం నర్సింగ్‌రావు, ఠాక్రే గంభీర్, జక్కుల మధుకర్, సతీష్ పవార్ పాల్గొన్నారు.


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

అనిల్ జాదవ్ గెలుపునకు కృషి చేయాలి

తాంసి: బోథ్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని భీంపూర్ జెడ్పీటీసీ సుధాకర్ కోరారు. శుక్రవారం భీంపూర్ మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. గెలుపే లక్ష్యంగా గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు సంజీవ్ రెడ్డి, లస్మన్న, నితిన్, షేక్ అఫ్రోజ్, ఉల్లాస్, సంతోష్, శంకర్, ప్రకాష్ పాల్గొన్నారు.

తలమడుగు: రానున్న ఎన్నికల్లో బోథ్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్ కుమార్, నాయకులు కేదారేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని లింగి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేశ్, శ్రీనివాస్ రెడ్డి, జీవన్‌రెడ్డి, గంగాధర్, పోచ్చన్న, చందు అభిరామ్ రెడ్డి, చందు, తదితరులు పాల్గొన్నారు.

హస్నాపూర్‌లో ఇంటింటా ప్రచారం

తాంసి: మండలంలోని హస్నాపూర్‌లో శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజు, ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, కన్వీనర్ అరుణ్, నర్సింగ్, రమేశ్, గోవర్ధన్ రెడ్డి, అశోక్, మహేందర్, నాగారెడ్డి, సదానంద్ పాల్గొన్నారు.

ప్రచార రథానికి పూజలు

నేరడిగొండ: బోథ్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ ప్రచార పర్వం మొదలుపెట్టారు. మండల కేంద్రంలోని ఆయన నివాసంలో సతీమణితో కలిసి ప్రచార రథానికి ప్రత్యేక పూజలు చేశారు.

'కేసీఆర్‌ను గద్దె దించుతేనే పేదలకు న్యాయం'

బోథ్: కేసీఆర్‌ను గద్దె దించుతేనే రాష్ట్రంలోని పేదలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం మండలంలోని న్యూకాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీ స్కీంలను వివరించారు. బీడీ కార్మికులకు 2014 నుంచి కొత్తగా పింఛన్లు ఇవ్వడం లేదన్నారు. మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ షేక్ రజియా బేగం, పట్టణ అధ్యక్షుడు సల్ల రవి, భోజన్న, అబ్దుల్ రహీం, కాలనీవాసులు పాల్గొన్నారు.


గ్యారంటీ పథకాలను వివరిస్తున్న నాయకులు